

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 241 | పేజీలు - 08 | వెల - 05/- | గురువారం 27-08-2026


జి సి పాలెం లో దేవాలయానికి భూమి పూజ



### జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా

# ‘సంజీవని’



**వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

- కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ
- ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం

అమరావతి, ఆగస్ట్ 26: వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన ‘సంజీవని ప్రాజెక్టు’ను జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చున్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా ‘సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ‘సంజీవని ప్రాజెక్ట్’పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... *ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు.* 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు.

**డేటా గోప్యత, భద్రతకు ప్రాధాన్యం**

సమీక్షలో సీఎం మాట్లాడుతూ...‘ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి.

మిగతా 2లో

### హైదరాబాద్ నుంచి నేపాల్

# వెళ్లిన వారు సురక్షితం

- నేపాల్‌లో మెరుపు వరదలతో 95 మంది మృతి, 500 మంది గల్లంతు
- హైదరాబాద్ నుంచి కైలాస యాత్రకు వెళ్లిన 156 మంది సురక్షితం
- తమకు సాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- బాధితులను రప్పిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పార్థసారథి



హిమాలయ దేశం నేపాల్‌ను మెరుపు వరదలు ముంచెత్తాయి. ఈ ఆకస్మిక ప్రకృతి బీభత్సంలో ఇప్పటివరకు 95 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 500 మంది వరకు గల్లంతయ్యారు. ఇదే సమయంలో కైలాస మానసరోవర యాత్ర కోసం తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లిన యాత్రికుల భద్రతపై ఆందోళన నెలకొనగా, వారంతా క్షేమంగా ఉన్నట్లు తెలియడంతో కుటుంబసభ్యులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, కైలాస మానసరోవర యాత్రకు హైదరాబాద్ నుంచి వెళ్లిన 156 మంది యాత్రికుల బృందం సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందింది. వరదల ప్రభావం లేని ప్రాంతంలో వారు క్షేమంగా ఉన్నారని అధికారులు తెలిపారు.

మిగతాది 2లో

### నేపాల్‌లో జల ప్రళయం,

# 8 మంది మృతి

● టిబెట్ నుంచి పోటెత్తిన వరదతో నేపాల్‌లో జల ప్రళయం ● ప్రమాదంలో 8 మంది మృతి, భద్రతా సిబ్బందితో సహా వందల మంది గల్లంతు ● సరిహద్దులోని గ్రామాలు, వంతెనలు, జల విద్యుత్ కేంద్రాలు ధ్వంసం ● నేపాలీ సైన్యంతో సహాయక చర్యలు, పలు జిల్లాలకు హైఅలర్ట్




టిబెట్ నుంచి ఆకస్మికంగా పోటెత్తిన వరదలు ఉత్తర నేపాల్‌లో పెను విషాదాన్ని మిగిల్చాయి. బుధవారం ఉదయం చైనా సరిహద్దును ఆనుకుని ఉన్న రసువా జిల్లాను ముంచెత్తిన

# శాసనసభ

## డిజైన్‌పై కీలక చర్చలు

- అమరావతి శాసనసభ భవనానికి ప్రపంచస్థాయి రూపకల్పన
- తెలుగు సంస్కృతి--ఆధునిక వాస్తుశిల్పం సమ్మేళనంగా నిర్మాణం
- నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్ట్‌నర్స్‌తో కీలక చర్చలు
- ఆధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యం
- ప్రజాస్వామ్య వైభవానికి ప్రతీకగా శాసనసభ భవనం



అమరావతి, ఆగస్టు 26: రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న గవర్నమెంట్ కాంప్లెక్స్‌లోని శాసనసభ భవనాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ఆధునిక వాస్తుశిల్పం--తెలుగు సంస్కృతి సమ్మేళనంగా, రాష్ట్ర ప్రజాస్వామ్య వైభవానికి ప్రతీకగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా శాసనసభ భవన డిజైన్, నిర్మాణ ప్రణాళిక, ఇంటీరియర్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, సుస్థిర నిర్మాణ విధానాలు, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలపై ప్రముఖ అంతర్జాతీయ ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్ట్‌నర్స్ (Norman Foster + Partners) ప్రతినిధుల బృందంతో రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, Foster + Partners Partner and Architect l Pedro Haberbosch, సంస్థ ప్రతినిధులతో పాటు సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ అభిషేక్ కుమార్, సీఆర్‌డీఏ చీఫ్ ఇంజనీర్ ఏ.వి.

మిగతాది 2లో

# కూకట్‌పల్లిని

## మూడు ముక్కలు చేశారు: మాధవరం

**తనపై పగ ఉంటే తన ప్రాణాలు తీయాలని వ్యాఖ్య**

● నియోజకవర్గ ప్రజల కోసం ప్రాణాలు అర్పించడానికి కూడా సిద్ధమన్న మాధవరం ● ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిక



కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని మూడు భాగాలు చేశారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. దీంతోపాటు, 22ఏ నిబంధనలపైనా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల హక్కుల కోసం అవసరమైతే ప్రాణాలైనా అర్పించడానికి సిద్ధంగా ఉన్నానని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.తనను నియోజకవర్గ ప్రజలు 70 వేలకు పైగా భారీ మెజారిటీతో గెలిపించారని, హైదరాబాద్‌లోనే అత్యధిక

మిగతాది 2లో

# ఏడుగురు మత్స్యకారులు క్షేమం


**- బోటు ఎలా తప్పిపోయింది? ఏ మార్గంలో వెళ్లింది? అన్ని కోణాల్లో పరిశీలన**

- ● పశ్చిమ బెంగాల్‌లో ఏడుగురూ సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ
- ● మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న శుభవార్తతో కుటుంబాల్లో ఊరట
- ● మత్స్యకారుల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత
- ● మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: మంత్రి అచ్చెన్నాయుడు




అమరావతి, ఆగస్టు 26: కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ కావడం పట్ల వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న శుభవార్తతో వారి కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారని, వారిని త్వరగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. ఈ నెల 3న ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ఏడుగురు మత్స్యకారులు బోటులో సముద్ర వేటకు వెళ్లారని మంత్రి తెలిపారు. నిర్ణీత సమయంలో బోటు తిరిగి రాకపోవడంతో సమాచారం

మిగతాది 2లో




## పేపర్ లీక్

# ఆరోపణలు..

● పేపర్ లీక్ ఆరోపణలతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్-బి పరీక్ష రద్దు ● మొత్తం రిక్రూట్‌మెంట్ ప్రక్రియను రద్దు చేసిన మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ● ప్రశ్నపత్రాన్ని రూ.40 లక్షలకు అమ్మారని ప్రతిపక్షాల ఆరోపణ ● విషయాన్ని తీవ్రంగా పరిగణించిన సీఎం.. సమగ్ర దర్యాప్తునకు హామీ

మహారాష్ట్రలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం సృష్టించడంతో మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీఎస్‌సీ) కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్–బి పోస్టుల భర్తీకి

# భయంకర కరవు పరిస్థితులు

## ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించడం లేదు: జగన్

● డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ విసిరినా సమాధానం లేదన్న జగన్ ● 28 జిల్లాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదయిందని ఆందోళన ● చంద్రబాబు మాటలు నమ్మి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన



కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని తమ పార్టీ విసిరిన సవాలుకు చంద్రబాబు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ఆయన ఆరోపించారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు భయంకరమైన పరిస్థితులకు దారితీసిందని, మొత్తం 28 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమతో పాటు కోస్తా ప్రాంతంలోనూ తీవ్రమైన అభద్రతా వాతావరణం నెలకొన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో కేవలం 52 శాతం వర్షపాతం మాత్రమే నమోదైందని, మొత్తం 688 మండలాలకు గానూ 625 మండలాల్లో తీవ్ర లోటు వర్షపాతం ఉందని వివరించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో తక్కువ వర్షాలు పడతాయని తెలిసినప్పటికీ...

మిగతాది 2లో

# జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

సమీక్షలో సీఎం మాట్లాడుతూ...'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్,



క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్థవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.' అని చెప్పారు.

**వ్యాధుల నియంత్రణకు దోహదం**

కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడించారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాసనసభ డిజైన్‌పై కీలక చర్చలు

సంస్థ ప్రతినిధులతో పాటు సీఆర్‌డీఏ అడిషనల్



కమిషనర్ అభిషేక్ కుమార్, సీఆర్‌డీఏ చీఫ్ ఇంజనీర్ ఏ.వి. రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శాసనసభ భవనం ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి, కళా వారసత్వం, ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఆధునిక అభివృద్ధి ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపకల్పన చేయడంపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక వాస్తుశిల్ప సౌందర్యంతో పాటు, భవనం వినియోగించే ప్రతి వర్గానికి సౌకర్యవంతంగా, సమర్థవంతంగా ఉండేలా నిర్మాణ ప్రణాళిక రూపొందించాలని అభిప్రాయపడ్డారు.

శాసనసభ సముదాయంలో గౌరవ ముఖ్యమంత్రి ఛాంబర్, గౌరవ శాసనసభ స్పీకర్ ఛాంబర్, డిప్యూటీ స్పీకర్ ఛాంబర్, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ కార్యాలయం, బిజినెస్ అడ్వైజరీ కమిటీ (దీూజ) సమావేశ మందిరం, మంత్రులు మరియు శాసనసభ్యుల కార్యాలయాలు, వివిధ శాసనసభ కమిటీల సమావేశ మందిరాలు తదితర విభాగాలను సమగ్రంగా ఏర్పాటు చేసే అంశాలపై చర్చించారు.

అదేవిధంగా ప్రధాన సభా మందిరం (ూంంవఎశ్రీఎ ఝశ్రీశ్రీ), కమిటీ హాళ్లు, కాన్ఫరెన్స్ రూమ్స్, శాసనసభ్యుల లాబీలు, ప్రోటోకాల్ ప్రాంతాలు, మీడియా సెంటర్, ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్, మీడియా వర్క్‌స్టేషన్లు, మీడియా బ్రీఫింగ్ సదుపాయాలు, సందర్శకుల గ్యాలరీలు, పబ్లిక్ లాంజ్‌లు, విజిటర్స్ రిసెప్షన్ ప్రాంతాలు వంటి కీలక సౌకర్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించడంపై ప్రతినిధులతో అభిప్రాయాలు పంచుకున్నారు. శాసనసభ కార్యకలాపాలను ఆధునిక పద్ధతుల్లో నిర్వహించేందుకు ఆడియో--విజువల్ వ్యవస్థలు, డిజిటల్ ఓటింగ్, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, ఆధునిక కమ్యూనికేషన్ నెట్‌వర్క్, లైవ్ టెలికాస్ట్, బ్రాడ్‌కాస్టింగ్ సదుపాయాలు, డిజిటల్ శాసన వ్యవస్థలు వంటి సాంకేతిక మౌలిక వసతులను సమగ్రంగా ఏర్పాటు చేయడంపై దృష్టి సారించారు.

ప్రజాప్రతినిధులు, మంత్రులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, సందర్శకుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రవేశ మార్గాలు, ప్రోటోకాల్ మూవ్‌మెంట్, యాక్సెస్ కంట్రోల్, భద్రతా జోన్లు, పార్కింగ్, డ్రాప్--ఆఫ్, పికప్ ప్రాంతాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ అండ్ లైఫ్ సేఫ్టీ వ్యవస్థలు వంటి అంశాలను డిజైన్‌లో సమర్థవంతంగా సమన్వయం చేయాలని చర్చించారు.

అంతర్గత రూపకల్పనలో సభా మందిరం, ముఖ్యమంత్రి మరియు స్పీకర్ ఛాంబర్లు, మంత్రులు--శాసనసభ్యుల కార్యాలయాలు, దీూజ సమావేశ మందిరం, ఇతర కమిటీ హాళ్లు, మీడియా సెంటర్ తదితర విభాగాలకు తగిన గౌరవం, సౌకర్యం, కార్యాచరణ సామర్థ్యం కల్పించడంతో పాటు, తెలుగు సంస్కృతి, కళలు, శిల్పకళ, చారిత్రక వారసత్వాన్ని ఆధునిక వాస్తుశిల్పంతో మేళవించేలా ఇంటీరియర్ డిజైన్ రూపొందించడంపై ప్రత్యేకంగా చర్చించారు.

అన్ని వర్గాల ప్రజలకు సులభమైన వినియోగాన్ని కల్పించేలా ఖఅఆజవతీయిఖ్రీ ాఽఎవంఅఎఆశ్రీ-ఏ ప్రమాణాలు, ర్యాంపులు, లిఫ్టులు, ఆధునిక సానిటేషన్ సదుపాయాలు, సులభమైన అంతర్గత రాకపోకల మార్గాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదే సమయంలో సహజ కాంతి--గాలి ప్రసరణ, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిర్వహణ, పర్యావరణహిత నిర్మాణ విధానాలు, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలు వంటి సుస్థిరత అంశాలను కూడా డిజైన్‌లో అంతర్భాగం చేయాలని చర్చించారు. భద్రతకు సంబంధించి జజుఎ నిఘా, యాక్సెస్ కంట్రోల్, ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, ఫైర్ సేఫ్టీ తదితర ఆధునిక వ్యవస్థలను సమగ్రంగా ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని సమావేశంలో వివరించారు.

అమరావతిని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా, శాసనసభ భవనం కేవలం పరిపాలనా నిర్మాణంగా కాకుండా రాష్ట్ర ప్రజాస్వామ్య స్ఫూర్తికి, తెలుగు సంస్కృతి--వారసత్వానికి, ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆకాంక్షలకు చిరస్థాయి ప్రతీకగా నిలిచేలా నిర్మాణ ప్రణాళికను ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో దృష్టి సారించారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా... తెలుగు సంస్కృతికి అద్దంగా... ఆధునిక ఆంధ్రప్రదేశ్ ప్రగతికి చిరునామాగా... అమరావతి శాసనసభ భవనం రూపుదిద్దుకునేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సమావేశంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# ఏడుగురు మత్స్యకారులు క్షేమం

లో బోటు తిరిగి రాకపోవడంతో సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా స్పందించి, మత్స్యకారుల ఆచూకీ కోసం ఎలాంటి ఆలస్యం చేయకుండా అన్ని విధాలుగా గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారని చెప్పారు. మత్స్యకారుల భద్రత విషయంలో ముఖ్యమంత్రి చూపిన ప్రత్యేక చొరవ, శ్రద్ధ అభినందనీయమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని, నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ఆదేశించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాను కూడా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ కేంద్ర అధికారులు, నేవీ, కోస్ట్‌గార్డ్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడినట్లు మంత్రి వెల్లడించారు. మత్స్యకారుల ఆచూకీ కోసం సముద్రం, గగనతలం నుంచి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు, బోటు ఎలా తప్పిపోయింది, ఏ మార్గంలో ప్రయాణించి ఉండవచ్చు, ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఉండే అవకాశం ఉందన్న అంశాలపై అన్ని కోణాల్లో పరిశీలన జరిపామని మంత్రి తెలిపారు. బోటులో సాంకేతిక సమస్య తలెత్తి ఉండే అవకాశం సహా ప్రతి అంశాన్ని నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులతో సమన్వయంతో పరిశీలించామని చెప్పారు. గాలి దిశ, వేగం, సముద్ర ప్రవాహాలు, బోటు డ్రిఫ్ట్ అయ్యే అవకాశం వంటి అంశాలను కూడా శాస్త్రీయంగా విశ్లేషించి, బోటు పశ్చిమ బెంగాల్ తీరం వైపు వెళ్లి ఉండవచ్చన్న అంచనాతో ఆ ప్రాంతంలోని కోస్ట్‌గార్డ్ యూనిట్లు, స్థానిక మత్స్యకారులను అప్రమత్తం చేశామని మంత్రి తెలిపారు. ఈ సమన్వయ కృషి ఫలితంగానే శంకర్‌పూర్ ఫిషింగ్ హార్బర్ సమీపంలో బోటును గుర్తించి, అందులోని ఏడుగురు మత్స్యకారులను సురక్షితంగా రక్షించగలిగామని చెప్పారు. బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో మాట్లాడి ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో క్షేమంగా ఉన్న విషయాన్ని నిర్ధారించుకున్నామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని, వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడించామని చెప్పారు. మత్స్యకారులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ గాలింపు చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్, ాూా ాఃూా, మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేశాయని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ కమిషనర్, జాయింట్ డైరెక్టర్, అల్లవరం ఖీఖూతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది చేసిన కృషిని మంత్రి అభినందించారు. మత్స్యకారుల భద్రత విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన ప్రత్యేక శ్రద్ధకు ధన్యవాదాలు. మత్స్యకారుల ఆచూకీ కోసం మొదటి నుంచి చివరి వరకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించింది. ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారనే శుభవార్త రావడం ఎంతో సంతోషంగా ఉంది అని మంత్రి అన్నారు. మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. మత్స్యకారులకు, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# డెలాయిట్‌కు భారీ షాక్.. అమెరికా కేసులో రూ.180 కోట్ల సెటిల్‌మెంట్!

అమెరికాకు చెందిన ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్ ఓ కేసు సెటిల్ మెంట్ కింద భారీ మొత్తాన్ని చెల్లించేందుకు అంగీకరించింది. ఉద్యోగ నియామకాల్లో జాతి, లింగాన్ని పరిగణనలోకి తీసుకున్నారన్న ఆరోపణలపై అమెరికా ప్రభుత్వం చేపట్టిన దర్యాప్తును ముగించేందుకు 21.5 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.180 కోట్లు) చెల్లించనుంది. అయితే తాము ఎలాంటి తప్పు చేయలేదని డెలాయిట్ స్పష్టం చేసింది. అమెరికా న్యాయశాఖ (డీఓజే) ఆరోపణల ప్రకారం.. సంస్థలో ఉద్యోగుల జాతి, లింగ నిష్పత్తికి సంబంధించి అంతర్గత లక్ష్యాలు ఉండేవి. నియామకాలు, పదోన్నతులు, ఉద్యోగుల కేటాయింపుల్లో ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. కొన్ని విభాగాల పురోగతిని ఈ లక్ష్యాలతో పోల్చి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చేవారని తెలిపింది. దాదాపు రెండేళ్లపాటు 150 మంది సీనియర్ పార్ట్‌నర్లు, ప్రిన్సిపల్స్, మేనేజింగ్ డైరెక్టర్ల పనితీరు ఆధారిత చెల్లింపులపై కూడా ఈ లక్ష్యాల ప్రభావం ఉండొచ్చని డీఓజే ఆరోపించింది. స్ప్రింగ్‌బోర్డ్, కంపాస్ వంటి కార్యక్రమాల్లోనూ జాతి, లింగం ఆధారంగా అర్హతలు పరిమితం చేసినట్లు పేర్కొంది. డెలాయిట్ మాత్రం ఆరోపణలను అంగీకరించలేదు. సుదీర్ఘ న్యాయపోరాటంతో వచ్చే ఖర్చు, అనిశ్చితి, సంస్థకు కలిగే అంతరాయాన్ని నివారించేందుకే సెటిల్‌మెంట్‌కు అంగీకరించినట్లు తెలిపింది. ఈ ఒప్పందం తమ తప్పును అంగీకరించినట్లు కాదని స్పష్టం చేసింది. 21.5 మిలియన్ డాలర్లలో దాదాపు 10 మిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించనున్నారు. మిగిలిన మొత్తం సివిల్ పెనాల్టీలు, వడ్డీ కోసం వెళుతుంది. సంబంధిత విజిల్‌బ్లోయర్ కేసు దాఖలు చేసిన అమెరికన్ అలయన్స్ ఫర్ ఈక్వల్ రైట్స్‌కు 4.3 మిలియన్ డాలర్లు అందనున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనలో కంపెనీల డీఈఐ కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెంచింది. 2025 మేలో ఫెడరల్ కాంట్రాక్టులకు సంబంధించిన వివక్ష ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు సివిల్ రైట్స్ ఫ్రాడ్ ఇనీషియేటివ్‌ను ప్రారంభించింది. డెలాయిట్ సెటిల్‌మెంట్‌కు కొన్ని నెలల ముందు ఐబీఎం కూడా ఇలాంటి ఆరోపణలపై 17 మిలియన్ డాలర్లు చెల్లించేందుకు అంగీకరించింది.




# భయంకర కరవు పరిస్థితులు

## ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించడం లేదు: జగన్

(మొదటి పేజీ తరువాయి)

పంటలకు నీళ్లిస్తామని ప్రభుత్వం ఆర్భాటం చేసిందని, వారి మాటలను నమ్మి ఎకరాకు రూ.15 వేలకు పైగా పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వర్షాలు లేక రైతాంగం సంక్షోభంలో కూరుకుపోతుంటే, నీటి విడుదల విషయంలో చంద్రబాబు ఏమాత్రం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టుల పట్ల కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో ఉన్న నీటిని కరవుతో అల్లాడుతున్న రైతులకు అందించాల్సింది పోయి... తెలంగాణతో పోటీపడి విద్యుత్ ఉత్పత్తి కోసమే వినియోగించడం దారుణమన్నారు. అవకాశమున్నా పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు నీటిని విడుదల చేయడానికి చంద్రబాబుకు మనసు ఒప్పలేదని విమర్శించారు. సెప్టెంబర్ 15 తర్వాత వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో, రానున్న రోజుల్లో రాయలసీమకు నీరు ఎలా ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని నిలదీశారు.

## హైదరాబాద్ నుంచి నేపాల్ వెళ్లిన వారు సురక్షితం

(మొదటి పేజీ తరువాయి)

వీరంతా చైనా సరిహద్దుకు సమీపంలో సురక్షితంగానే ఉన్నప్పటికీ, భారీ వర్షాలు, వరదల కారణంగా రోడ్డు మార్గాలు పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో వారు ఉన్న ప్రాంతం నుంచి నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ చేరుకోవడం కష్టతరంగా మారింది. తమను సురక్షితంగా స్వదేశానికి చేర్చేందుకు ప్రభుత్వం సహాయం చేయాలని వారు కోరుతున్నారు. వీరిలో, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన యాత్రికులు కూడా ఉన్నారు. తాము ప్రస్తుతం చైనా భూభాగంలోని డార్సి ప్రాంతంలో ఓ హోటల్ లో ఉన్నామని, భూమికి 15 వేల అడుగుల ఎత్తులో ఉండడం వల్ల తమకేమీ వరద ముప్పులేదని తెలిపారు. అయితే, తాము సెప్టెంబరు 1న భారత్ తిరిగి రావాల్సి ఉందని, తమ వీసాలు ట్రావెల్ ఏజెన్సీ వద్ద ఉండడంతో ఎలా రావాలో అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వెంటనే స్పందించారు. ఆయన నేపాల్‌లో చిక్కుకున్న యాత్రికులతో ఫోన్‌లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. వారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వంతో సమన్వయం చేసి తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

## కూకట్‌పల్లిని మూడు ముక్కలు చేశారు: మాధవరం

(మొదటి పేజీ తరువాయి)

తనను నియోజకవర్గ ప్రజలు 70 వేలకు పైగా భారీ మెజారిటీతో గెలిపించారని, హైదరాబాద్‌లోనే అత్యధిక మెజారిటీ సాధించిన నాయకులలో తాను ఒకడినని మాధవరం కృష్ణారావు గుర్తు చేశారు. తనపై ఏమైనా వ్యక్తిగత కోపం లేదా పగ ఉంటే నేరుగా తన ప్రాణాలు తీయాలని, కానీ తనను నమ్ముకున్న ప్రజలను సతమతం చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం కూకట్‌పల్లిని హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్ పరిధిలోకి విభజించి మూడు ముక్కలు చేసిందని ఆయన మండిపడ్డారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదనే కక్షతోనే నియోజకవర్గంపై ఈ రకమైన చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే 22ఏ నిషేధిత జాబితా నుంచి స్థానిక కాలనీల భూములను, ఆస్తులను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల రక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

# పేపర్ లీక్ ఆరోపణలు..

(మొదటి పేజీ తరువాయి)

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్-బి పోస్టుల భర్తీకి సంబంధించి చేపట్టిన నియామక ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన ఈ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై చేపట్టిన ప్రాథమిక విచారణ అనంతరం ఈ మేరకు చర్యలు తీసుకుంది. ఈ పరీక్ష ప్రశ్నపత్రాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏజెంట్ల ద్వారా ఒక్కో అభ్యర్థికి రూ. 40 లక్షల చొప్పున విక్రయించారని ప్రతిపక్ష ఎన్సీపీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారం కమిషన్ దృష్టికి వచ్చినప్పటికీ, కేవలం ఒక్క అభ్యర్థికి మాత్రమే ప్రశ్నాపత్రం చేరిందని పేర్కొనడం సరికాదని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ఎంపీఎస్‌సీ ఛైర్మన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మరోవైపు, ఈ అంశంపై తాను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసి చర్చించానని బీజేపీ ఎమ్మెల్యే అభిమన్యు పవార్ వెల్లడించారు. పేపర్ లీకేజీని ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. పరీక్షకు ముందే ఒక అభ్యర్థికి ప్రశ్నపత్రం అందినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలడంతో, ఈ ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకుని నియామక ప్రక్రియనే రద్దు చేస్తున్నట్లు ఎంపీఎస్‌సీ స్పష్టం చేసింది. కాగా, ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత విజయ్ వడెట్టివార్ స్వాగతించారు. ఇది పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అభ్యర్థులకు లభించిన విజయమని ఆయన అభివర్ణించారు.

# నేపాల్‌లో జల ప్రళయం, 8 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాను ముంచెత్తిన ఈ వరద ప్రవాహంలో కనీసం ఎనిమిది మంది మరణించగా, వందలాది



మంది గల్లంతయ్యారు. గ్రామాలు, రహదారులు, వంతెనలతో పాటు అనేక జల విద్యుత్ కేంద్రాలు ఈ ఉద్ధృతికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఉదయం 9 గంటల సమయంలో భోటే కోశి నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో చైనా-నేపాల్ సరిహద్దులోని టిమూరే, స్యాఫ్రూ బేసి ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. పలు గ్రామాలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల సైట్‌లు వరదలో కొట్టుకుపోయాయని జిల్లా అధికారి నరేంద్ర పరియార్ తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టం భారీగా ఉండే అవకాశం ఉందని, నదీ తీర ప్రాంత ప్రజలు తక్షణమే సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు వెళ్లాలని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన ఎనిమిది మృతదేహాలను నువాకోట్, ధాదింగ్ జిల్లాల్లో గుర్తించినట్లు నేపాల్ పోలీసులు వెల్లడించారు. సరిహద్దు వద్ద గస్తీ కాస్తున్న నేపాల్ పోలీసులు, ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది సహా అనేక మంది భద్రతా సిబ్బంది గల్లంతైనట్లు సమాచారం. ప్రభావిత ప్రాంతాల్లో విదేశీయులతో సహా వందలాది మంది ప్రయాణికులు గల్లంతయ్యారని నేపాలీ మీడియాను ఉటంకిస్తూ ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది. గల్లంతైన వారిలో 105 మంది భారతీయులు ఉన్నట్టు తెలుస్తోంది. నేపాల్ ప్రధాని బాలేంద్ర షా జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీతో అత్యవసర సమావేశం నిర్వహించారు. సైన్యం, పోలీసులు, సహాయక బృందాలను తక్షణమే ప్రభావిత ప్రాంతాలకు తరలించారు. నేపాలీ సైన్యానికి చెందిన హెలికాప్టర్లతో సహాయక చర్యలు చేపట్టినప్పటికీ, వరద ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో అత్యంత దెబ్బతిన్న ప్రాంతాల్లో ల్యాండింగ్ సాధ్యం కాలేదు. రసువా, నువాకోట్, ధాదింగ్, గూర్ఖా, చిత్వాన్ జిల్లాల్లో నదీ తీర ప్రజలకు హై అలర్ట్ ప్రకటించారు. ఈ వరద ధాటికి రసువాగఢి వద్ద ఉన్న ఫ్రెండ్‌షిప్ బ్రిడ్జ్‌తో పాటు పలు జలవిద్యుత్ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. దీనివల్ల దేశంలోని మొత్తం 3.2 గిగావాట్ల జలవిద్యుత్ సామర్థ్యంలో 12 శాతానికి సమానమైన 430 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. మరోవైపు టిబెట్ ప్రాంతంలోనూ గైరాంగ్ ల్యాండ్ క్రాసింగ్ వద్ద కొండచరియలు విరిగిపడి భారీ ప్రాణనష్టం సంభవించినట్లు చైనా అధికారిక వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. వరదలకు గల కచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. టిబెట్‌లోని హిమనీనద సరస్సు కరగడం వల్లే గత ఏడాది కూడా ఇదే తరహాలో వరదలు వచ్చాయని, ప్రస్తుత విపత్తుకు కూడా అదే కారణమై ఉండవచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు.

## ఉర్దూ విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమస్యలపై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తో భేటీ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో అసోసియేషన్ ప్రతినిధి బృందం నేడు రాష్ట్ర




మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి గౌరవనీయులైన అల్-హాజ్ ఎన్.ఎం.డి. ఫరూక్ ని కలిసి వినతి పత్రం సమర్పించింది. వినతి పత్రంలో రెండు ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు: 1 పదవ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థుల కోసం సి ఈ డి ఎం తరపున ఉచిత ప్రాక్టీస్ మెటీరియల్ అందించాలి. 2.స్పెషల్ టెట్-2026 లో పాల్గొనే ఉర్దూ సెకండరీ గ్రేడ్ టీచర్ల కోసం ప్రభుత్వం తరపున ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ఏర్పాటు చేయాలి. ఈ అంశాలపై మంత్రి సానుభూతితో స్పందిస్తూ, రెండు డిమాండ్లను తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే సి ఈ డి ఎం డైరెక్టర్‌కు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ సూచనలను తక్షణమే ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉర్దూ రేంజ్ నంద్యాల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ హస్మద్దీన్, అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి షమీమ్ బానో, అంజద్ షరీఫ్, నాయకులు మహ్మద్ నోమాన్, మహ్మద్ ఖాసిం మరియు ఉర్దూ సి.ఆర్.పి నవాజ్ బాషా పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలకు హాజరైన భాస్కర్ల చంద్రశేఖర్,,

నందవరం పల్లె వెలుగు ఆగస్టు 26 మాచాపురం గ్రామానికి చెందిన చాకలి మల్లికార్జున



నూతన గృహప్రవేశ వేడుకలు ఎమ్మిగనూరులో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ కురువ మల్లయ్య, నందవరం మండల టీడీపీ అధ్యక్షులు ఖాసింవలి, సోమలగూడూరు వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహానికి చేరుకున్న టీడీపీ నాయకులకు మల్లికార్జున కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. వారిని శాలువా, పూలమాలలతో సన్మానించి ఆత్మీయంగా ఆహ్వానించారు. నూతన గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మల్లికార్జున కుటుంబ సభ్యులు నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మల్లికార్జున కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, నూతన గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట సామేలు, మాచాపురం మాబుహుస్సేన్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

## జి సి పాలెం లో దేవాలయానికి భూమి పూజ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 26: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి



చెన్నయ్యపాలెం గ్రామంలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి గాను బుధవారం భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో దేవాలయ నిర్మాణానికి గాను శ్రీవాణి ట్రస్టు ద్వారా 40 లక్షల రూపాయలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంజూరు చేయించారు. దేవాలయాన్ని నిర్మించుకునేందుకు అనుమతులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పూజలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంచర్ల లింగారెడ్డి, సుబ్బయ్య, మోహన్ రావు, గోపాల్,వై రమణ,ప్రసాద్, వై శీను, శివుడు, లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శుభాకార్యానికి హాజరైన చల్లా శ్రీలక్ష్మి

బనగానపల్లెఆగష్టు 26పల్లె వెలుగు బనగానపల్లె పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ చల్లా భగీరథ రెడ్డి సతీమణి చల్లా శ్రీలక్ష్మి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అనంతపురం జిల్లా వెంకటాపురం వెంకటరమణారెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమానికి ముందుగా బనగానపల్లె లోని ఫంక్షన్ హాల్ చేరుకున్న, చల్లా శ్రీలక్ష్మీ కి వెంకట రమణరెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు సాదరంగా ఆహ్వానం పలకారు. అనంతరం ఆమె కళ్యాణ మండపం చేరుకుని, నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీలక్ష్మి అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా జవాబుదారీతనాన్ని పాటించాలి.

**● హియరింగ్ కేసుల పరిష్కారంపై వేగం పెంచాలి : ఎన్నికల పరిశీలకురాలు ప్రశాంతి ఐఏఎస్. ● జిల్లాలో సమర్థవంతంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ. ● క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి,: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ - 2026) ప్రక్రియలో ప్రతి దశలోనూ పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటిస్తూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్ మరియు ఇతర ఎన్నికల విధులను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకురాలు ప్రశాంతి ఐఏఎస్ తెలిపారు.

బుధవారం కలెక్టరేట్లోనే వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డి ఆర్ ఓ రాము నాయక్, వీఆర్వోలు, ఏ ఈ ఆర్ ల తో సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల పరిశీలకురాలు ప్రశాంతి ఐఏఎస్ సమీక్షించారు.

ఎన్నికల విధుల పరిశీలనలో భాగంగా బీఎల్ఓల పనితీరు, ఓటర్ల జాబితా సవరణ, ఫారమ్‌ల పరిష్కారం, నోటీసుల విచారణ తదితర అంశాలపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల పరిశీలకురాలు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి పరిశీలనలో బీఎల్ఓలు తమ విధులపై స్పష్టమైన అవగాహనతో, అవసరమైన ఆధారాలు మరియు పత్రాలను సక్రమంగా సేకరిస్తూ సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్న ప్రశ్నలు, సందేహాలను నివృత్తి చేయడంలో బీఎల్ఓలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

జిల్లా కలెక్టర్ రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్‌గా పనిచేసిన అనుభవాన్ని వినియోగిస్తూ సిబ్బందికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ప్రణాళిక, శిక్షణ అంశాలను కలెక్టర్ మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో వాటిని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. మరణించిన వారి పేర్లను ఏఎస్‌డీ (ఏ ఎస్ డి) జాబితా నుంచి తొలగించే సమయంలో రాజకీయ పార్టీలతో స్పష్టమైన కమ్యూనికేషన్ కొనసాగించాలని తెలిపారు. డెత్ సర్టిఫికెట్, కుటుంబ సభ్యుల డిక్లరేషన్, అవసరమైన సందర్భాల్లో వీఆర్వో సమక్షంలో పంచనామా వంటి ఆధారాలను పరిశీలించిన అనంతరమే తొలగింపు ప్రక్రియ చేపట్టాన్నారు. గతంతో పోలిస్తే ఫారమ్-7 ద్వారా పేర్ల తొలగింపునకు వచ్చే అభ్యర్థనలు తగ్గడం బీఎల్ఓలు ఏఎస్‌డీ జాబితా ఆధారంగా మరణించిన ఓటర్లను ముందుగానే గుర్తించి, ఓటర్ల జాబితాను సమర్థవంతంగా ప్యూరిఫికేషన్ చేస్తున్నారనడానికి నిదర్శనమని అన్నారు.






రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే వారపు సమావేశాలను కేవలం తహసీల్దార్ల స్థాయిలో కాకుండా ఈఆర్ఓలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. నో-మ్యాపింగ్, లాజికల్ ఎర్రర్స్‌కు సంబంధించిన కేసులను ప్రత్యేకంగా షెడ్యూల్ చేసి, నిర్ణీత 24 నుంచి 48 గంటల వ్యవధిలో కలెక్టర్ లాగిన్‌కు పంపాలని అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా జారీ చేసిన నోటీసులకు సంబంధించి హియరింగ్స్ ను త్వరితగతిన పూర్తి చేసి, పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్‌ను నిబంధనల ప్రకారం పరిశీలించి వేగంగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోని పారదర్శకంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్యూరికేషన్, ఎన్నికల విధులను పగడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ భారత ఎన్నికల సంఘం సూచించిన సవరించిన షెడ్యూల్ ప్రకారం వేగంగా కొనసాగుతోందనీ ఎన్నికల పరిశీలకురాలకు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, ఓటర్ల జాబితాను పారదర్శకంగా, నిష్పాక్షికంగా శుద్ధి చేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం చర్యలు చేపడుతోందన్నారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయిందన్నారు.

ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని 6,066 మంది, లాజికల్ డిస్క్రెపెన్సీస్ ఉన్న 74,217 మంది కలిపి మొత్తం 80,283 మంది ఓటర్లకు 100 శాతం నోటీసులు జారీ చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 36,382 హియరింగ్స్ నిర్వహించి, సంబంధిత ఆధారాలను సేకరించామని అన్నారు. ప్రస్తుతం ప్రతి కేసుకు సంబంధించి బి ఎల్ ఓ నివేదికతో పాటు ఎన్నికల సంఘం సూచించిన 13 రకాల ప్రామాణిక పత్రాలలో ఏదో ఒకదానిని సేకరించి విచారణలను త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫారమ్-6 ఫారమ్-7లో ఫారమ్-8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

**క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ చివరి తేదీ ఆగస్టు 30,**

**క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం చివరి తేదీ: సెప్టెంబర్ 28**

**తుది ఓటర్ల జాబితా ప్రచురణ: అక్టోబర్ 3**

ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, బి ఎల్ ఓ లు సమన్వయంతో పనిచేస్తూ క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చూడడంతో పాటు, అనర్హులు అయిన మరియు డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం గుర్తించి సరిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయడమే లక్ష్యంగా జిల్లా ఎన్నికల యంత్రాంగం పనిచేస్తోందన్నారు.

# పోలీసు కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా నంద్యాలలో సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ను ప్రారంభించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లాలో




విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది.

పోలీసు సిబ్బంది నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమై ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు సేవలందిస్తున్నారు. వారి కుటుంబాలకు అవసరమైన నిత్యావసరాలు, ఇతర వస్తువులు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు.

ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్‌లోని పాత జిల్లాలన్నింటిలోనూ ఇప్పటికే ఈ సెంట్రల్ పోలీస్



క్యాంటీన్లు విజయవంతంగా సేవలు అందిస్తున్నాయి. నూతన జిల్లాల రూపకల్పన తర్వాత, కొత్త జిల్లాల్లోనూ ఈ క్యాంటీన్ సేవలను విస్తరించడంలో భాగంగా నంద్యాలలో దీనిని అందుబాటులోకి తెచ్చారు.

పోలీస్ శాఖలోని సిబ్బంది నుండి ఉన్నతాధికారుల వరకు ఏ ర్యాంక్ వారైనా ఈ క్యాంటీన్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.

మార్కెట్ ధరల కంటే చాలా తక్కువకే, ప్రత్యేక రీటైల్ క్యాంటీన్ రేట్లకే నాణ్యమైన వస్తువులను సిబ్బంది కొనుగోలు చేయవచ్చు. ఏదైనా నిర్దిష్టమైన వస్తువు స్టాక్‌లో లేకపోతే, ముందస్తు రిక్వెస్ట్ ఆధారంగా ప్రత్యేకంగా తెప్పించే వెసులుబాటును కూడా కల్పించారు.

ఈ క్యాంటీన్‌లో పోలీసు కుటుంబాలకు అవసరమైన వివిధ రకాల నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు, వ్యక్తిగత వినియోగ వస్తువులు ఫ్రిడ్జ్, ఏసీ, కూలర్లు, ఫ్యాన్లు, టీవీల వంటి పెద్ద ఎలక్ట్రానిక్స్ తదితరాలను వస్తువులను అందుబాటులో ఉంచడం జరిగింది. పోలీసు సిబ్బంది బయటకు వెళ్లి వస్తువులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే అవసరమైన వస్తువులు లభించే విధంగా ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.



ఆల్ ఇండియా సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ప్రామాణిక రేట్ల ప్రకారమే ఇక్కడ కూడా అమ్మకాలు జరుగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఖాదర్ భాషా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి , ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు , పోలీస్ వెల్ఫేర్ ఆర్ ఐ విజయ నరసింహ ,జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి నాయక్ ,ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# గాజులపల్లెలో దోమల దండయాత్ర.




● స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఎక్కడ...? ● నిధులు లేవు సాకుతో నిర్లక్ష్యం.. ● వీధుల్లో ఎక్కడికక్కడ పారిశుధ్య లోపం.. ● ఓపెన్ డ్రెయిన్లతో విజృంభిస్తున్న దోమలు.. ● జాడలేని ఫాగింగ్.. బ్లీచింగ్... పిచికారి.. ● అనారోగ్యం పాలవుతున్న ప్రజలు... ● చిత్తడిగా మారిన రహదారులు..

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' పేరుతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం మహానంది మండలంలోని చాలా ప్రాంతాల్లో తూతూ మంత్రంగా కొనసాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామాల్లో చెత్త పేరుకుపోయినా, కాలువలు దుర్వాసన వెదజల్లుతున్నా అధికారులు మాత్రం కాగితాలపై పనులు పూర్తయ్యాయని చూపిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమీ పటనట్లు వ్య వహరిస్తుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. 10వ వార్డు, ఎస్సీ కాలనీలో రహదారులు బురద మాయంగా మారడంతో రాకపోకలు సాగించాలంటే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాజులపల్లలో పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎక్కడికక్కడ పారిశుధ్యం లోపించింది. ఓపెన్ డ్రెయిన్లతో ఈగలు, దోమలు ఎక్కువవుతున్నాయి. దీనికి తోడు దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

పాటు ప్రతి నెలలో రెండు, మూడు సార్లు ఫాంగింగ్, బ్లీచింగ్, పిచికారి చేస్తే ఎంతో కొంత దోమలను నివారించే ఆస్కారం ఉంటుంది. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో రోజురోజుకూ దోమల బెడద ఎక్కువవుతోంది. బయటకు వస్తే దోమలతో తట్టుకోలేకపోతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు సోకుతాయని భయపడుతున్నారు. ఓపెన్ డ్రెయిన్లు, మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతంలో దోమల ఎక్కువ వృద్ధి చెందుతున్నాయి. ఎస్సీ కాలనీ, మెట్ట, (ఓసి కాలనీ, 10 వ వార్డు )మహాదేవపురం రస్తా,పలు వీధులలో ఇటీవల దోమలు పెరిగిపోయి స్వైర విహారం చేస్తున్నాయి. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.రోడ్లు, ఖాళీ స్థలాల్లో దోమలు వృద్ధి చెందడంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. గ్రామాల్లో ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ఏమాత్రం మెరుగు పడలేదు. దీంతో దోమలు, దుర్వాసనతో





ఆనారోగ్యలకు గురవుతున్నామని అక్కడి ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గాజుల పల్లెలో వర్షాలు కురుస్తున్నందున దోమల నివారణ చర్యలు చేపట్టాలని, దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.డ్రైనేజీలు, వీధుల్లో మురుగు పేరుకు పోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి.దోమకాటు కారణంగా పిల్లలు, వృద్ధులు అనారోగ్యాలకు గురవుతున్నారు. దోమల నివారణకు పిచికారీ చేయాల్సిన గ్రామ పంచాయతీ ఇప్పటి వరకు చేపట్టకపోవడం గమ నార్హం. నిధుల లేమి సాకుతో అధికారులు, పాలకవర్గాలు ఫాగింగ్, పిచికారి, బ్లీచింగ్ విషయంలో దృష్టి సారించకపోవడం ప్రజలకు శాపంగా మారింది. పారిశుధ్యం అధ్వానంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలు చెత్తా చెదారంతో



నిండిపోయినప్పటికి నెలల తరబడి శుభ్రం చేయడం లేదనే పేర్కొంటున్నారు. మురుగునీరు నిండిపోయి దోమల ఉత్పత్తి అధికమవుతోంది. రాత్రి వేళల్లో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం గ్రామం లో టైఫాయిడ్, వైరల్ జ్వరాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో మరింతగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నీరు నిలువ ఉన్న చోట బ్లీచింగ్, నివా రణకు మిథిలాన్ ద్రావణం పిచికారి చేయకపోవడంతో అనారోగ్యాలు తలె త్తుతున్నాయి. ఇప్పటికైనా పాలక వర్గం, అధికారులు స్పందించి దోమల నివారణ చేపట్టడంతోపాటు పారిశుధ్య పనులను చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## నంద్యాలలో మిలాదున్ నబీ సందర్భంగా
# ఘనంగా భారీ బైక్ ర్యాలీ.

జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.
శాంతి, సామరస్యాలకు ప్రతీక మహమ్మద్ ప్రవక్త బోధనలు: ఎన్ఎండి ఫయాజ్.







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. పవిత్ర మిలాదున్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో ముస్లిం సోదరులు, యువత ఆధ్వర్యంలో బుధవారం అత్యంత వైభవంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ స్థానిక చింతరుగు సెంటర్ నుండి ప్రారంభమై... గాంధీ చౌక్, శ్రీనివాస్ సెంటర్, సంజీవనగర్ గేట్ మీదుగా పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగి తిరిగి చింతరుగు సెంటర్ వద్దకు చేరుకుని ముగిసింది. వందలాది మంది యువకులు బైక్‌లపై ఇస్లామిక్ జెండాలు చేతబూని, ప్రవక్త మహమ్మద్ ప్రవచించిన శాంతి, సోదరభావ సందేశాలను చాటుతూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, కరుణ, దయ, సోదరభావం యావత్ మానవాళికి ఆదర్శనీయమని అన్నారు . సమాజంలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, పరస్పర ప్రేమానురాగాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. పవిత్ర మిలాదున్ నబీ పర్వదినం సందర్భంగా పట్టణ ప్రజలకు, ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, మాబు జైలాన్, డిఎస్ మహబూబ్, డీఎస్ జహీద్, డిఎస్ జాఫర్, షేక్ మహమ్మద్ రఫీ (మున్నా), డిఎస్ రసూల్, డీఎస్ బషీర్, అలీ, హీదయతుల్లా, పట్టణ ప్రముఖులు, ముస్లిం పెద్దలు, యువ నాయకులు, భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం అలవాటు మాన్పించవచ్చు




మహానంది, పల్లె వెలుగు మద్యం అలవాటును డాక్టర్ల పర్యవేక్షణతో మాన్పించవచ్చు అని శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ డీఎన్ ప్రసాద్ పెర్కొన్నారు.బుధవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించి డి అడిక్షన్ సెంటర్, శక్తి యాప్, వన్ స్టాప్ సెంటర్లపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ..నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని డి అడిక్షన్ సెంటర్లో చేర్పిస్తే మద్యం అలవాటు మాన్పించవచ్చు అన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకోవాలన్నారు. శక్తి యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు లక్ష్మిదేవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్--2026పై రాజకీయ
### పార్టీల ప్రతినిధులతో ఎన్నికల పరిశీలకురాలి సమావేశం



నంద్యాల, పల్లె వెలుగు ఆగస్టు 26: ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్నికల పరిశీలకురాలు పి. ప్రశాంతి, ఐఏఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 25న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నోటీసుల విచారణ, అభ్యర్థనలు, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. నోటీసుల విచారణ సమయంలో సంబంధిత ఓటర్ల నుంచి అవసరమైన పత్రాలు, ఆధారాలను సేకరించి పరిశీలించాలని సూచించారు. అభ్యర్థనలు, అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఉన్నందున రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు సమాచారం అందించి, అవసరమైన అభ్యర్థనలు, అభ్యంతరాలను సంబంధిత ఎన్నికల నమోదు అధికారులకు సకాలంలో అందించేలా అవగాహన కల్పించాలని కోరారు. అర్హత కలిగిన ఓటర్ల పేర్లు తుది జాబితాలో చేరేలా గడువులోగా అందిన అభ్యర్థనలు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని తెలిపారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలోని అన్ని దశల్లో ఎన్నికల యంత్రాంగానికి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం, సమన్వయం అందించాలని ఎన్నికల పరిశీలకురాలు కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## పేరుకే కీసర సర్కిల్ కార్యాలయం.. టౌన్ ప్లానింగ్ అధికారి ఎక్కడ?

● అధికారి ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి ● అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేదెవరు?

పల్లె వెలుగు కీసర: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చిన తర్వాత కీసరలో పాలన మరింత పటిష్టం కావాల్సి ఉండగా, టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పేరుకే సర్కిల్ కార్యాలయం ఉన్నా సమస్యలు చెప్పేందుకు అధికారులు అందుబాటులో ఉండటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కీసర పరిధిలో అక్రమ నిర్మాణాలు, భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు అందుబాటులో లేకపోవడంపై పలు అనుమానాలు




వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదులు స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కార్యాలయంలో అందుబాటులో లేకపోతే అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించేది ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కీసర టౌన్ ప్లానింగ్ విభాగంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అధికారులు విధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల సమస్యలకు సమాధానం చెప్పేది ఎవరు? అక్రమ నిర్మాణాలను అడ్డుకునేది ఎవరు? పేరుకే సర్కిల్ కార్యాలయం.. టౌన్ ప్లానింగ్ అధికారి ఎక్కడ?

## వివాహానికి ఆర్థిక సాయం అందించిన బుగ్గరాముడు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల టౌన్ 38వ వార్డు నందమూరి నగర్ నందు



నివాసం ఉంటున్న షేక్ మహమ్మద్ గౌస్, గౌసియ కూతురు వివాహానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు అందజేశారు . ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ స్థానిక మంత్రి ఎన్ఎండి.ఫరూక్, వారి కుమారులు ఎన్ ఎం డి. ఫిరోజ్, ఎన్ ఎం డి.ఫయాజ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని ఆయన అన్నారు. ఇప్పటికి 36 పేద మహిళా వివాహాలకు ఆర్థిక సహాయం అందజేశాము అని ఇది 37వ వివాహం అని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సౌండ్ డీజెలకు అనుమతి లేదు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 26: వినాయక చవితి ఉత్సవాలకు డిజె సౌండ్లకు




ఎలాంటి అనుమతులు ఇవ్వమని ఎస్సై జగన్మోహన్ పేర్కొన్నారు. వినాయక ఉత్సవాలు నిర్వహించబోతున్న నిర్వాహకులు అందరికి పోలీస్ స్టేషన్ ఆవరణములో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో విగ్రహాలు నెలకొల్పే ముందు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వినాయక నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

### కడమల కాల్వ ఎస్సీ కాలనీలో

## తాగునీటికి ఇబ్బందులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 26 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాల్వ గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కాలనీలో ఆర్సిఎం చర్చి దగ్గర ఉన్న బోర్ ద్వారా కాలనీకి నేటి సరఫరా జరుగుతూ ఉంది. గత మూడు రోజులుగా బోరు చెడిపోవడంతో, అర కిలోమీటర్ దూరంలో ఉన్న ఎరుకల కాలనీ నుండి మహిళలు నీళ్లు తెచ్చుకుంటూ అవస్థలు పడుతున్నారు. ఈ విషయంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బోరును మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వైభవంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 26 హోలగుంద మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో బుధవారం మిలాద్ ఉన్ నబీ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, మక్కా--మదీనా మసీదుల ప్రతిరూపాలను అందంగా అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. గ్రామంలో మతసామరస్యాన్ని చాటుతూ వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

## పంటలను పరిశీలించినవాస్సర్ ల్యాబ్స్ బృందం

దొర్నిపాడు ఆగస్టు 26 పల్లె వెలుగు న్యూస్



దొర్నిపాడు మండలం లోని ఔ.గోవిందిన్నె ఫ.కొత్తపల్లి గ్రామాల లో విజయవాడ కు చెందిన వాస్సర్ ల్యాబ్స్ ఫార్మా×మీ సాంకేతిక నిపుణుల బృందంమండలవ్యవసాయాధికారి జ. ప్రమీలఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి పంటలు పరిశీలించారు , ఫార్మా×మీ యాప్ ద్వారా రైతులకుఅందిస్తున్న వాతావరణ సూచనలు తుఫాను కరువు హెచ్చరికలు యాప్ పనితీరును సాంకేతిక సిబ్బంది సాయిచరణ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట సాగు విస్తీర్ణం పంట ఆరోగ్య పరిస్థితి యాజమాన్య పద్ధతులపైసమాచారమురైతులకు యాప్ ద్వారా పొందవచ్చని వారు తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంట పొలాల యొక్క ఆరోగ్య స్థితిని యాప్ లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు .వ్యవసాయ శాఖ ద్వారా వస్తున్న వాతావరణ సందేశాలుపంట స్థితిగతులు రైతులకు అవగాహన కల్పించి వెంటనేచేపట్టాల్సినయాజమాన్యపద్ధతులనుపంపుతు న్నామని వారు తెలిపారు .యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో తీసుకున్న వాస్తవాలనుఅభిప్రాయాలను ప్రభుత్వానికి చేరవేస్తామని వారు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వి. ప్రమీల మాట్లాడుతూ ఈ ఖరీఫ్ 2026 రైతులు సాగు చేసిన పంటలను రైతు సేవాకేంద్రాలసిబ్బంది ద్వారా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణఅధికారులుకె.సాయినాథ్ రెడ్డి, పి. మణికంత, గ్రామ వ్యవసాయ సహాయకులు డి.దస్తగిరమ్మ, కె. శేఖర్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఈబీజీ బ్రదర్స్ కు ఘన సన్మానం

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్



హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 26 పవిత్ర మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని హోళగుంద మండలం గజ్జహల్లి గ్రామానికి చెందిన మైనారిటీ యువ నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. పూలహారం వేసి, శాలువా కప్పి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే టీడీపీ యువ నాయకులు ఈబీజీ రాజేంద్ర గౌడ్, టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షులు ముల్లా మొయిన్‌లను కూడా మైనారిటీ యువ నాయకులు పూలహారాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈబీజీ గోవింద్ గౌడ్, ఈబీజీ రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, మానవతా విలువలు సమాజంలో మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, ఐక్యత, సోదరభావాన్ని నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గజ్జహల్లి గ్రామానికి చెందిన ముల్లా ఆలం, శైక్షావలి, ఖాసిం, మన్సూర్, షబీర్, హుస్సేన్, బాషా, జిలాన్ తదితర మైనారిటీ యువ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో నిందితుడు అరెస్ట్.

పల్లె వెలుగు నంద్యాల ట్రైన్. నంద్యాల 1 టౌన్



పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులపై కత్తులు, రాళ్లతో దాడి కేసులో - నిందితులను అరెస్టు చేసినట్టు వన్ టౌన్ సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

క్రైమ్ నెంబర్.88/2026 యు/ఎస్ ఈ సి 191(1), 191(2), 118(1), 109(1) ఆర్/డబ్ల్యూ 190 బి ఎన్ ఎస్

ఫిర్యాది : గుర్రం పశుపతి, వయస్సు 32 సం..లు, తండ్రి లేట్ రాజగోపాల్, బైటుపేట నంద్యాల టౌన్

ముద్దాయిలు:

1) ఎరుకలి సురాసుర సురేష్ ఏ ఎరుకలి సురేష్ ఏ మారి, వయస్సు 27 సం..లు, తండ్రి లేట్ వెంకట సుబ్బయ్య, బైటిపేట, నంద్యాల టౌన్,

2) సురాసుర చరణ్ ఏ చరణ్, వయస్సు 19 సం..లు, తండ్రి వెంకట రమణ,ఏ పాండు, బైటిపేట, నంద్యాల టౌన్,

3) ఎం.దుర్గా ఆకాష్, వయస్సు 19 సం..లు తండ్రి వెంకట రమణ, బైటిపేట, నంద్యాల పట్టణం.

4) గుండి చరణ్, వయస్సు 19 సంవత్సరాలు తండ్రి సురేష్, పులిమద్ది గ్రామం, నంద్యాల మండలం.

మరియు నలుగురు జువైనల్స్ ను అదుపులోకి తీసుకోవడమైనది.

నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఇన్‌గేట్ సమీపంలో 24.08.2026 తేదీ రాత్రి సుమారు 10.55 గంటల సమయంలో పాత గొడవల నేపథ్యంలో బైటిపేటకు చెందిన గుర్రం పశుపతి మరియు అతని తమ్ముడు మనోహర్ లపై ఒక వర్గానికి చెందిన నిందితులు మొత్తం 9 మంది కలిసి గుర్రం పశుపతి మరియు అతని తమ్ముడు మనోహర్ లను దుర్భాషలాడుతూ, చంపుతామని బెదిరించి, కత్తులు మరియు రాళ్లతో దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో బైటిపేటకు చెందిన గుర్రాల పశుపతి (32) మరియు అతని తమ్ముడు మనోహర్ గాయపడ్డారు.

బాధితుడి గుర్రం పశుపతి ఫిర్యాదు మేరకు సీఐ నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో అటెంప్ట్ మర్డర్ క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనకు సంబంధించిన పరిస్థితులు, సాక్షుల వాంగ్మూలాలు, మరియు ఇతర ఆధారాలను సేకరించడమైనది.

దర్యాప్తులో భాగంగా ఈదినం అనగా 26.08.2026 వ తేదీ సాయంత్రం 6.00 గంటలకు నంద్యాల టౌన్ బైటిపేటలో బ్రహ్మంగారి గుడి దగ్గర పై కేసులోని నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని విచారించి రిమాండుకు పంపించము జరుగుతుంది.

### రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారంలో

## పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూలు సిటీ పల్లె వెలుగు రాష్ట్రంలో కూటమి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పరిదిలో ప్యాలకుర్తి గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ:

"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు.

ప్యాలకుర్తి గ్రామంలో 90 లక్షలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి , స్థానిక టీడీపీ నాయకులు ,తెలుగుదేశం పార్టీ బూత్, యూనిట్ మరియు క్లస్టర్ ఇన్చార్జీలు, జనసేన-భాజపా శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రజకుల సంక్షేమానికి, ఆధ్యాత్మిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



కర్నూలు సిటీ ఆదోని పట్టణంలో రజక కుల గురువైనటువంటి మడివాళ మాచర్ల స్వామివారి దేవాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మరియు రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి (సావిత్రమ్మ) బిజెపి సీనియర్ నాయకులు విట్టా రమేష్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ లోకేశ్వరి నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సభను ఉద్దేశించి చేసిన ముఖ్య అంశాలు కుల గురువుల ఆశీస్సులు: రజకుల ఆరాధ్య దైవం, కుల గురువు శ్రీ మడియాల మాచర్ల స్వామివారి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేయడం ఎంతో సంతోషకరమని, స్వామివారి దివ్య ఆశీస్సులతో సమాజంలో రజకులు ఆర్థికంగా, సామాజికంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఆలయ నిర్మాణానికి మద్దతు: ఆదోని పట్టణంలో నిర్మాణమవుతున్న ఈ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా రజక సోదరుల ఐక్యతకు ప్రతీకగా నిలవాలని, ఆలయ నిర్మాణానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో బీసీల సంక్షేమం: బీసీల ఆత్మగౌరవానికి, అభివృద్ధికి పెద్దపీట వేసేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని, రజక కార్పొరేషన్ ద్వారా సామాజిక వర్గానికి రావాల్సిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

సంఘ నాయకులకు అభినందనలు: పట్టణంలో భక్తిశ్రద్ధలతో మడియాల మాచర్ల స్వామివారి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన రజక సంఘ ప్రతినిధులకు, స్థానిక పెద్దలకు మరియు భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు, స్థానిక టీడీపీ నాయకులు మురళి,దేవేంద్ర,మహాదేవ, రాజశేఖర్ ,ఉపేంద్ర,చంద్ర, అబ్దుల్లా,కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భూమి పూజను విజయవంతం చేశారు.

# రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో రోడ్డు యాక్సిడెంట్లు నివారించడానికి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి స్థానిక ప్రజల ప్రాణాలు కాపాడండి ::భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు



కర్నూల్ సిటీ కర్నూలు నగర లో (దాల్ మిల్లు )రాజీవ్ గృహకల్ప మరియు ఈ ప్రాంతంలో నివసిస్తున్న స్థానిక ప్రజలు ఈ మధ్యన స్థానికంగా జరుగుతున్న రోడ్డుయాక్సిడెంట్లను తలుసుకొని భయభ్రాంతులకు గురై కర్నూలు నుండి బళ్లారికి పోయి వచ్చే మార్గంలో ఈరోజు ఉదయము రోడ్డుమీద బైఠాయించి నిరసన తెలపడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఐ రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప మరియు పెద్దపాడు ఈ ప్రాంత వాసులు ప్రతినిత్యం ఏదో ఒక పనిమీద బయటికి పోయిన కుటుంబ సభ్యులు ఎలా వస్తారో ఏం జరుగుతుందో భయ భయముతో బ్రతుకుతున్న స్థానిక ప్రజల ప్రాణాలు కాపాడాలని అలాగే పతిరోజు రాత్రి పగలు తేడా లేకుండా రోడ్డు యాక్సిడెంట్లు జరిగి అంగవైకల్యం కలిగి కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయిన ఈ రాజీవ్ గృహకల్పలో సుమారు మూడువేల ఓట్లు ఉన్న సుమారు 1100 కుటుంబాలు పైన జీవిస్తున్నారు వీరంతా మట్టిపని హమాలి పని మెకానికులుగా చిన్నచిన్న వ్యాపారాలు ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న నిరుపేద ప్రజలు అని ఈ సందర్భంగా కనుక వీరికి ఈ ప్రాంతంలో కర్నూలు నుండి బళ్లారి గుంతకల్లు వివిధ ప్రాంతాలకు బస్సులు లారీలు వివిధ వాహనాలు రావడము పోవడం అధికంగా తిరుగుతుంటాయి ఆ సందర్భంలో రాత్రిపూట కళ్ళు కనపడక వాహనాలు స్పీడ్ గా వచ్చిన సందర్భంలో వాహనాలు కంట్రోల్ కాక ఇక్కడ నివసిస్తున్న వారు పెళ్లి పనిమీదను వ్యాపారం పని మీదను కూలి పనికి గాని లేదంటే గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం కొరకు ఆసుపత్రికి పోయే సందర్భంలో యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు అంగవైకల్యం పొందిన వారు ఉన్నారు కనుక త్వరగా ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్ వేసి ఈ ప్రాంతంలో (రోడ్డుకి ఇరువైపులా లైట్స్) రోడ్డు వెంబడి బటర్ఫ్లై లైట్స్ వేసి వీరి ప్రాణాలు కాపాడాలని అలాగే ఇక్కడ అండర్ బ్రిడ్జి గాని ఫ్లైఓవర్ బ్రిడ్జి గాని నిర్మించి స్థానిక ప్రజల భయభ్రాంతులకు గురి కాకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ కోరుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సమితి నాయకురాలు పి రబియా యన్ . పద్మావతి అనిల్ నాగేష్ మోహన్ దాస్ చంద్ర మహమ్మద్ బన్నీ షాకీర్ వీరేష్ విజయ్ గౌస్ పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ కోసం అందరూ కలిసి పని చేయాల్సిందే

**బిజెపి రాష్ట్ర మరియు జిల్లా కమిటీ,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 26




ఎమ్మిగనూరు బిజెపి అసెంబ్లీ కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షులు ౹ాంచీ మాధవ్ ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షులు బాపురం రామకృష్ణ పరమహంస , మరియు జిల్లా ఇంచార్జ్ సంధి రెడ్డి శ్రీనివాసులు సూచన తో అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ తోగట నరసింహులు, మాజీ పట్టణ అధ్యక్షులు కోరిశెట్టి జెట్టప్ప ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో నరసింహులు మాట్లాడుతూ జిల్లా అద్యక్షులు రామకృష్ణ అధ్వర్యంలో అలాగే అయన సూచనలతో మేమంతా కలసి పనిచేస్తామని, అద్యక్షులు రామకృష్ణ నిరంతర కృషి పట్టుదలతో జిల్లలో భారతీయ జనతా పార్టి దినదినాభివృద్ది చెందుతోందని, జిల్లలో అన్ని నియోజకవర్గాలలో నాయకులు కార్యకర్తలమధ్య సమన్వయ పరుస్తూ పార్టి అభివృద్ధికోసం కృషిచేస్తున్నారని కొనియాడారు. ఎమ్మిగనూరు అసెంబ్లీ నందు నాయకులు మధ్య ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని వ్యక్తిగత, స్వార్ధ, స్వప్రయోజనాలు పార్టీలో ఉండకూడదని అలాగే చీణూ కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ, ప్రత్యర్థి పార్టీల విమర్శలకు తావు లేకుండా బాధ్యత కలిగిన నాయకులు , సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా పార్టీ హై కమాండ్ నిర్ణయం మేరకు కలిసి పని చేస్తామని తెలియజేయడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు బాపురం రామక్రిష్ణ ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీ మంచి స్థాయిలో ఉందని అలాగే రానున్న రోజుల్లో ఎమ్మిగనూరు లో కూడా బాపురం రామక్రిష్ణ ఆధ్వర్యంలో పార్టీ మంచి స్థాయిలో వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో కన్వీనర్ తొగట నరసింహులు మాజీ పట్టణ అధ్యక్షులు కోరిశెట్టి జట్టప్ప ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్ , సీనియర్ నాయకులు ఘనప విరేష్, నరేంద్ర, రాఘవేంద్ర, గణప వెంకటరమణ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం,

నందవరం పల్లె వెలుగు ఆగస్టు 26



నందవరం
కనకవీడు లో
బూత్ స్థాయి . 25 26
నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి
ఆదేశాల మేరకు
ఇంటింటా తెలుగుదేశం
ఈ కార్యక్రమంలో
సూపర్ సిక్స్ పథకాలు
గురించి
తెలుగు దేశం పార్టీ
చేస్తున్న సంక్షేమం
గురించి
తెలుగు దేశం పార్టీ
చేస్తున్న అబివృద్ధి గురించి
తెలుగు దేశం పార్టీ
భూమి సమస్యల
పరిష్కారం కోసం తీసుకున్న నిర్ణయాలు గురించి
తెలుగు దేశం పార్టీ ఇన్స్యూరెన్స్ గురించి
=ముశ్రీ అవివ +శీశీస ప్రశీజవతీఖఅఎవ
గురించి
ౢా + = ా గురించి
16347 భర్తీ చేసిన టీచర్ పోస్టులు గురించి
గొడ్డలి పార్టి టీచర్ పోస్టులు గురించి చేస్తున్న
దుర్మార్గమైన పనులు గురించి
గొడ్డలి పార్టి అమరావతి పై చేస్తున్న దుష
ప్రచారం గురించి
అమరావతి రాజధాని కోరకై ముఖ్య మంత్రి
వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న
కృషి గురించి
రాయలసీమ అబివృద్ధి కొరకై తీసుకున్న
నిర్ణయాలు గురించి
నారా లోకేష్ బాబు గారు విద్యా శాఖలో
తీసుకున్న నిర్ణయాలు గురించి
ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో
టీడీపి అధ్యక్షులు డబ్బా ఈరన్న

# ప్రముఖ నిర్మాత దిల్ రాజు, హీరో వంశీకృష్ణ రాక..

పోరుమామిళ్ల, ఆగస్ట్ 26 (పల్లె వెలుగు ): ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు, యువ హీరో





వంశీకృష్ణ గురువారం పోరుమామిళ్లకు రానున్నారు. పట్టణంలోని జె.ఎస్.ఆర్. నగర్‌లో నిర్మించిన శ్రీ పట్టాభిరామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి వారు హాజరుకానున్నారు. ఆలయ స్థలదాత, నిర్మాణ వ్యవస్థాపకులు జడపోలు శ్రీరామ్ , ఆలయ అధ్యక్షులు దేరంగుల గురయ్య మరియు మరియు ఆలయ గౌరవ సలహాదారుడు జడపోలు రామచంద్రయ్య, కమిటీ సభ్యులు జడపోలు శ్రీరామ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ వ్యవస్థాపకులు మరియు కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# రైతులు ఉధ్యాన పంటలపై మెగ్గు చూపాలి






మహానంది, పల్లె వెలుగు రైతులు మంచి ఆదాయాన్ని ఇచ్చే ఉద్యాన పంటలపై మెగ్గు చూపాలని రాష్ట్ర ఉద్యాన సెరికల్చర్ డైరెక్టర్ డాక్టర్ కే. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఉద్యాన పంటలను సందర్శించారు. అనంతరం రైతులు వేసిన అంతర పంట యాలక్కి అరటి, 30 రకాల విత్తనాలతో వేసిన పీఎండీస్, ఫారం పాండ్లు, బిందు సేద్యం పద్ధతి ద్వారా సాగు చేస్తున్న బంతిపూలు, గులాబి, మామిడి, అన్న యాపిల్ పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో పంటల సాగు, పద్ధతులు, మార్కెటింగ్ గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, జిల్లా సూక్ష్మ సేద్య సాగు అధికారిణి విజయలక్ష్మి , నంద్యాల ఉద్యాన శాఖ అధికారి హరేంద్ర, రైతులు హుస్సేన్, హుస్సేన్ రెడ్డి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం యు. బొల్లవరం మెట్ట సమీపంలో జరిగిన





రోడ్డు ప్రమాదంలో ఏడు మంది గాయపడ్డారు. శనివారం బొల్లవరం నుంచి విజయవాడకు ఆటోలో నంద్యాలకు వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో కుమార వెంకట లక్ష్మమ్మ, రాచర్ల నాగలక్ష్మి, రాచర్ల పాపన్న, రాచర్ల సౌదక్క, నులక చందనం నాగేశ్వరరావు, భూలక్ష్మి, పెద్ద నాగన్నలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# జగన్నాథ గట్టు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

కర్నూల్ సిటీ పల్లె వెలుగు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు తాలూకా సీఐ తేజమూర్తి ఆధ్వర్యంలో కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని జగన్నాథ గట్టు సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులను గుర్తించేందుకు బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన వారిపై నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు కర్నూలు తాలూకా పోలీసులు సూచించారు.

## పశ్చిమ బెంగాల్ తీరంలో ఏడుగురు మత్స్యకారులు సురక్షితం

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల

అమలాపురం, ఆగస్టు 26 పల్లెవెలుగు జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ



బెంగాల్ తీరంలో సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మత్స్యకారుల క్షేమ సమాచారం తెలియడంతో వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. ఈ నెల 3వ తేదీన ఓడలరేవు నుంచి సముద్ర వేటకు వెళ్లిన మత్స్యకారుల బోటులో సాంకేతిక లోపం తలెత్తడంతో వారు పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకున్నారని వివరించారు. ఆచూకీ కోసం జిల్లా యంత్రాంగం, మత్స్యశాఖ అధికారులు వేగంగా సమన్వయ చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో అధికారులు మాట్లాడి బాధితుల వివరాలను సేకరించి, వారు క్షేమంగా ఉన్నట్లు స్పష్టం చేసుకున్నారు. బెంగాల్‌లో ఉన్న మత్స్యకారులను త్వరితగతిన స్వస్థలానికి తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని కలెక్టర్ తెలిపారు. మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వారు స్వగ్రామాలకు సురక్షితంగా చేరుకునే వరకు ప్రతి అడుగును స్వయంగా పర్యవేక్షిస్తామని వెల్లడించారు

## గాజువాకలో మిలాద్-ఉన్-నబీ శాంతియాత్ర ! పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా,

గాజువాక, ఆగస్ట్ 26పల్లెవెలుగు గాజువాకలో ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త పుట్టిన






రోజు సందర్భంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని అజీమాబాద్ సున్ని జామా మసీదు నుండి శాంతియాత్రగా బయలుదేరి అజిమాబాద్ వీధుల్లో తిరుగుతూ కనితి రోడ్డు మీదుగా పాత గాజువాక అక్కడనుండి కొత్త గాజువాక కొత్త గాజువాకలో గల బాబా సయ్యద్ మదీనా ష ఔలియా దర్గా వద్దకు చేరుకొని దర్గాలో ఆరాధన ఫాతిహా ఇస్తూ అక్కడినుండి బీసీ రోడ్డులో గల ఈద్గా మైదానంలో చేరుకొని జండా ఎగరవేయడం జరిగినది ఈ శాంతి యాత్రలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాకలో సర్వమత సమైక్యత ఉందని అందరి పండగలు కులాలకు మతాలకు అతీతంగా చేసుకుంటా రని మహమ్మద్ ప్రవక్త చెప్పిన బోధనలో అందరూ శాంతియుతం గా ఉండాలని సమాజ సేవలో నిమగ్నమై ఉండాలని ఒకరికొకరు సేవ భావనతో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం యూత్ మరియు వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## పెద్దాడ చర్చిలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ! ఎమ్మెల్యే నల్లమిల్లి

పెదపూడి/పెద్దాడ,ఆగస్ట్ 26పల్లెవెలుగు తూర్పుగోదావరి జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు, పాస్టర్ తోట విజయరావు మనవడు చిరంజీవి ఆషేర్ కాలిక్స్ పుట్టినరోజు



వేడుకలు పెద్దాడ స్వతంత్ర విశ్వాస పెంతెకోస్తు చర్చి చర్చి ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకలకు అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుట్టినరోజు జరుపుకుంటున్న బాలుడు ఆషేర్ కాలిక్స్ కు ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి, కేక్ తినిపించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఉన్నత భవిష్యత్తును అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ.. దైవజనులు తోట విజయరావు సమాజ సేవలోనూ, పార్టీ బలోపేతంలోనూ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండల, పెద్దాడ గ్రామ కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) నాయకులు, కార్యకర్తలు, చర్చి ప్రతినిధులు, సంఘ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు.

## గిడజం గ్రామం లో లారీ బోల్తా ! డ్రైవర్, క్లీనర్ సురక్షితం

రౌతులపూడి (కాకినాడ జిల్లా) ఆగస్ట్ 26పల్లెవెలుగు రౌతులపూడి మండల పరిధిలోని గిడజం గ్రామ సమీపంలో తెల్లవారుజామున సుమారు 3:00 గంటల ప్రాంతంలో ఓ ఖాళీ



లారీ అదుపుతప్పి బోల్తా పడింది. లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్ ప్రాణాపాయం నుంచి సురక్షితంగా బయట పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం... ఎదురుగా వస్తున్న మరో లారీని తప్పించే (క్రాసింగ్) క్రమంలో ఈ ఖాళీ లారీ రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద తీవ్రతకు లారీ దెబ్బతిన్నప్పటికీ, డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డారు. ఈ మార్గం లో రోడ్డుఅత్యంత ఇరుకుగా ఉండటం వల్లే తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయని స్థానిక ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో మరియు తెల్లవారుజామున ఎదురెదురుగా పెద్ద వాహనాలు వచ్చినప్పుడు సైడ్ ఇవ్వడానికి రోడ్డు సరిపోక ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఈ ఇరుకు రోడ్డును విస్తరించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తుమ్మపాలలో ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రారంభం

అనకాపల్లి, ఆగస్ట్ 26(పల్లెవెలుగు దినపత్రిక):సామాజిక సేవే పరమావధిగా, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ చేయూతనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనకాపల్లి జిల్లాలోని తుమ్మపాల గ్రామంలో నూతనంగా 'ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్' అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ప్రముఖ వ్యాపారవేత్త, బీజేపీ ముఖ్య నేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) చేతుల మీదుగా పూజా కార్యక్రమం చేసి ఈ సేవా సంస్థ కార్యకలాపాల ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు ( ఎం వి ఆర్) మాట్లాడుతూ... సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు, అకస్మాత్తుగా ఆపదల్లో చిక్కుకున్న బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడమే ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఎవరికైనా ఏ చిన్న కష్టం వచ్చినా, విద్య, వైద్యం, లేదా మరేదైనా ఆపద ఎదురైనా సరే నిరభ్యంతరం గా ట్రస్ట్ వద్దకు వచ్చి సంప్రదించ వచ్చు. మా పరిధి మేరకు ప్రతి ఒక్కరికీ కొండంత అండగా ఉంటామని ఆయన ప్రజలకు ఘనంగా భరోసా నిచ్చారు. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ఆరంభమైన ఈ ట్రస్ట్ కార్యకలాపాలు సీఈవో బలరామ్, సి పీఆర్ఓ బోస్, ట్రస్ట్ మెంబర్ విష్ణువర్ధన్ ల సమర్థవంత మైన సారథ్యంలో నిరంతరం కొనసాగనున్నాయన్నారు. ఈ సేవా కార్యక్రమానికి అనకాపల్లి ఇన్‌చార్జ్ గైపూరి రాజుతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ మద్దతు తెలిపారు. మానవత్వమే ప్రాతిపదికగా సేవారంగంలోకి అడుగుపెట్టిన 'ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్' నిర్వాహకులను తుమ్మపాల గ్రామస్తులు, ప్రజాప్రతి నిధులు హృదయపూర్వకంగా అభినందించారు. సంప్రదించవలసిన నెంబర్లు 08924. 237896

## తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా జి. శంకర్ యాదవ్

ములకలచెరువు,ఆగస్టు26 (పల్లెవెలుగు అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి



నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నాయకులు గుల్లోళ్ళ శంకర్ యాదవ్ నియామకమయ్యారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు తెలుగుదేశం పార్టీ తంబళ్ల పల్లి నియోజకవర్గం నూతన ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గుల్లోల్ల శంకర్ యాదవ్, కుమారుడు శ్రీకాంత్ లు బుధవారం అమరావతిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో తంబాలపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా పనిచేస్తున్న దాసరిపల్లి జయచంద్ర రెడ్డి అక్రమ మద్యం తయారీ కేసులో ఇరుక్కోవడంతో పార్టీ సస్పెండ్ చేసింది. పది నెలల తర్వాత తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే గుల్లోల్ల శంకర్ యాదవ్ అప్పగించారు. దీంతో తంబళ్లపల్లి నియోజకవర్గంలోని 6 మండలాల కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శంకర్ యాదవ్ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

## కాట్రేనికోన కళాకారులకు స్వర్ణ నంది అవార్డులు




కాట్రేనికోన, ఆగస్ట 26 పల్లెవెలుగు గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ యోగ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ శ్రీమల్లెపూల వెంకటరమణ గారు నిర్వహించిన కళావైభవ మహోత్సవ పురస్కార వేడుకల్లో కాట్రేనికోనకు చెందిన కళాకారులు పుష్ప సురేష్ శర్మ, వట్టూరి కామేశ్వరరావులకు చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో కళా వేంకట దీక్షితులు వేదికపై స్వర్ణ నంది అవార్డులు ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎంతో మంది కళాకారులకు వారధిగా రధసారధిగా ఉంటూ సన్మాన సత్కారాలుతో బాటు స్వర్ణ రజిత నందిలను ఇస్తూ కళాకారుల కోసం అనునిత్యం అనేక కార్యక్రమాలను చేపడుతున్న శ్రీమల్లెపూల వెంకటరమణ గారిని పలువురు కొనియాడుతూ అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు శ్రీ దైవజ్ఞ శర్మ అవార్డులు అందజేస్తూ ఆశీస్సులు తెలిపారు సినీ నటుడు కె.వి.ఎల్ నరసింహారావు డైరెక్టర్ రమేష్ ఉప్పు జూనియర్ ఎన్.టి.ఆర్ కోటగిరి చంద్రశేఖర్ డాక్టర్ కీరసాగర్ దంపతులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ తల్లికి నూకాంబిక అమ్మవారి సారె

అనకాపల్లి, ఆగస్ట్26పల్లెవెలుగు ఉత్తరాంధ్ర ఇలవేల్పు, రాష్ట్ర పండుగ గుర్తింపు



పొందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం తరపున దాసరిగడ్డ రోడ్డు లో కొలువైన శ్రీ సత్తమ్మ తల్లి అమ్మవారికి సారె సమర్పించారు. సత్తమ్మ తల్లి పండగమహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ అధికారులు, ధర్మకర్తలు పసుపు-కుంకుమలు, పట్టుచీరను తీసుకుని నూకాంబిక ఆలయం వద్ద నుంచి దాసరిగడ్డ వరకు మంగళ వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం సత్తమ్మ తల్లికి పట్టువస్త్రాలు, పూజా ద్రవ్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు, అర్చనలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్: పీలా నాగశ్రీను (గొల్ల బాబు) ఆలయ సహాయ కమిషనర్: యాళ్ళ శ్రీధర్,ఆలయ ధర్మకర్తలు: సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ బాధిత కుటుంబానికి అండగా చిత్రాడ గ్రామస్థులు

పిఠాపురం,ఆగస్ట్26(పల్లెవెలుగు దినపత్రిక ): పిఠాపురం మండలం చిత్రాడ



గ్రామంలోని అరుంధతి కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ కృష్ణబాబు కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న చిత్రాడ గ్రామస్థులు మానవతా దృక్పథంతో స్పందించారు. కృష్ణబాబు కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గ్రామ పెద్దలు, యువకులు, గవర్నమెంట్ ఎంప్లాయిలు, దాతలు కలిసి పార్టీలకు,కులమతాలకు అతీతంగా తమకు తోచినవిధంగా సహాయాన్ని అందించారు. ఈ క్రమంలో సేకరించిన రూ. 40,000/- ఆర్థిక సహాయంతో పాటు బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు బుధవారం కృష్ణబాబు కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన దాతలు, గ్రామ పెద్దలు, యువత, గవర్నమెంట్ ఎంప్లాయిలు, మరియు సహకరించి న ప్రతి ఒక్కరికీ చిత్రాడ గ్రామస్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆసుపత్రిలో వైద్య పరీక్షలు పూర్తయిన అనంతరం వైద్యులు సూచించే తదుపరి చికిత్స, అవసరాలను బట్టి కృష్ణ బాబు కుటుంబానికి అవసరమైన సహాయాన్ని మరోసారి అందించేం దుకు గ్రామస్థులు ముందుకు రావాలని నిర్ణయించారు. చేయి చేయి కలుపుదాం.. ఆ కుటుంబాన్ని నిలబెడదాం" అనే సంకల్పంతో కృష్ణబాబు కుటుంబానికి అండగా నిలుస్తామని గ్రామస్థులు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చిత్రాడ గ్రామస్థుల ఐక్యత, మానవత్వం, సేవా భావం మరోసారి చాటిచెప్పబడింది.

## శివాలయానికి మైక్ సెట్ వితరణ

రావికమతం, ఆగస్టు26(పల్లెవెలుగు దినపత్రిక ప్రతినిధి) రావికమతం మండల కేంద్రంలోని శివాలయానికి జడ్పీ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు వేపాడ



సత్యనారాయణ మైక్ సెట్‌ను వితరణగా అందజేశారు. బుధవారం ఆలయ ప్రధాన అర్చకుడు రాచకొండ లక్ష్మీ నారాయణకు మైక్ సెట్‌ను అందజేశారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలకు మైక్ సెట్ అవసరమని ప్రధాన అర్చకుడు లక్ష్మీనారాయణ తెలియజేయడంతో ఉపాధ్యాయు డు సత్యనారాయణ స్పందించి, సొంత నిధులతో మైక్ సెట్‌ను సమకూర్చి ఆలయానికి అందజేశారు. దీంతో ఆలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు స్పష్టంగా వినిపించేందుకు అవకాశం కలిగిందని అర్చకుడు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మైక్ సెట్‌ను వ్యక్తిగత అవసరాల కోసం కాకుండా ఆలయానికి, భక్తుల సౌకర్యార్థం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. పరమశివుని ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## ముమ్మిడివరం ఎయిమ్స్ కాలేజీలో 29న మెగా జాబ్ మేళా

ముమ్మిడివరం, ఆగస్టు 26 (పల్లెవెలుగు దినపత్రిక) జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 29న ముమ్మిడివరంలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కాలేజీలో




మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఆర్ వహీదా తెలిపారు. ప్రముఖ 10 కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన పురుష మరియు మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆయా కంపెనీల నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని వివరించారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల అభ్యర్థులు హ్ట్రజూం://ఞఱజూబఅఋఎ.ఞజూ.స్ర్శీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9000831156, 9380808275, 9988853335, 8712655686 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు

## ప్రవక్త ముహమ్మద్ (స) బోధనలు అనుసరణీయం

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

అల్లా అనుగ్రహం పొందవచ్చని, ప్రేమ, సోదరభావం, ధర్మచింతన ప్రతి మానవునిలోనూ ఉండాలని చెప్పిన మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి అనుసరణీయమని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం కొత్తపేట మండల పరిధిలోని కమ్మిరెడ్డిపాలెం మసీదులో ఘనంగా నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మసీదు కమిటీ నిర్వాహకులు, ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ దివ్య ఖురాన్ బోధనలతో మానవాళిని ఎంతగానో ప్రభావితం చేసిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని కొనియాడారు. సమాజాన్ని హింస, ద్వేషాల నుంచి విముక్తి చేసి శాంతి మార్గం వైపు నడిపించిన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులందరూ మిలాద్ ఉన్ నబీ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. సమాజంలో శాంతి, కరుణ, సద్భావన వర్ధిల్లాలని ఆకాంక్షించిన ప్రవక్త చూపిన బాటలోనే ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ పవిత్రమైన సందర్భంలో ముస్లింలందరికీ ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నంద్యాల (పల్లెవెలుగు దినపత్రిక): నంద్యాల పట్టణంలో బుధవారం మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మదర్ తెరిసా విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, తమకు న్యాయం



చేయాలని వారు కోరారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, ఇతర సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించకపోవడం వల్ల కాంట్రాక్టు ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న తమ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నాపై హత్యాయత్నం జరిగింది : బీసీ నాయకుడు బర్ల బాబురావు

**15 రోజుల్లో గణేష్ ను అరెస్టు చేయకుంటే ఆమర నిరాహార దీక్ష**




రాజమహేంద్రవరం, ఆగస్టు 26 (పల్లెవెలుగు తనపై హత్యాయత్నం జరిగిందని బీసీ నాయకుడు, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బర్ల బాబురావు ఆరోపించారు. బుధవారం రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జక్కంపూడి గణేష్ ముఖ్య అనుచరుడు గుడ్ల రాజేష్ రెండు పెట్రోల్ బాటిళ్లతో వచ్చి తన కారును తగలబెట్టేందుకు యత్నించాడని తెలిపారు. కారు దహనం చేస్తున్న సమయంలో తనను హత్య చేస్తానంటూ గుడ్ల రాజేష్ వీడియో కాల్‌లో మాట్లాడినట్లు ఆధారాలు ఉన్నాయని వెల్లడించారు. ఘటన జరిగిన వెంటనే 112 అత్యవసర నంబరుకు సమాచారం ఇవ్వడంతో ప్రధాన నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని, అతడితో పాటు ఉన్న మరొక వ్యక్తిని పట్టుకుని ప్రకాష్‌నగర్ పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. జక్కంపూడి బ్రదర్స్‌పై తాను చేస్తున్న విమర్శల కారణంగానే తనపై ఈ దాడికి పాల్పడ్డారని బర్ల బాబురావు ఆరోపించారు. జక్కంపూడి గణేష్‌ను 15 రోజుల్లోగా అరెస్టు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. రాజమహేంద్రవరం, రాజానగరం నియోజకవర్గాల్లో జక్కంపూడి కుటుంబం గంజాయి, మత్తు పదార్థాల దందా కొనసాగిస్తోందని, ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరనున్నట్లు చెప్పారు. తనపై జరిగిన ఈ దాడి ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బర్ల బాబురావు డిమాండ్ చేశారు

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్, 29.7 గ్రాముల

# బంగారం స్వాధీనం



రావులపాలెం అర్బన్ సీఐ జి. రమేష్ బాబు

రావులపాలెం/ఆత్రేయపురం, ఆగస్టు 26 పల్లెవెలుగు ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసు (క్రైమ్ నంబర్ 94/2026) నిందితుడిని అరెస్ట్ చేసి కొత్తపేట కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ దర్యాప్తులో భాగంగా అరెస్ట్ అయిన దాసరి మహేష్ అనే ముద్దాయి రావులపాలెంలోని మణప్పురం గోల్డ్ బ్రాంచ్ ఆఫీసులో తాకట్టు పెట్టిన 29.7 గ్రాముల బరువు గల రెండు జతల బంగారు చెవి దిద్దులను మధ్యవర్తుల సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన ఈ ఆభరణాలను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రావులపాలెం పోలీసులు విలేకరుల ద్వారా గోల్డ్ షాప్ యజమానులకు, గోల్డ్ ఫైనాన్స్ వ్యాపారులకు పలు సూచనలు జారీ చేశారు. ఎలాంటి రశీదులు (బిల్) లేకుండా తాకట్టు పెట్టడానికి తెచ్చే అనుమానాస్పద బంగారు వస్తువులను కొనుగోలు మరియు తాకట్టు చేయవద్దని, అలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని రావులపాలెం అర్బన్ సీఐ జి. రమేష్ బాబు కోరారు. తాకట్టు నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# ప్రాథమిక విద్యకు అంగన్వాడీ బాలలను సన్నద్ధం చేయవలెను

రావికమతం,ఆగస్టు26పల్లెవెలుగు ప్రతినిధి:



అంగన్వాడీ కేంద్రాలకు విచ్చేయు బాలబాలికలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన గావించి, వారిని ప్రాథమిక విద్యాభ్యాసమునకు సన్నద్ధులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తల దేనని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో మంగతాయారు పేర్కొన్నారు. రావికమతం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ విద్యను అభ్యసించు బాలబాలికల కు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందజేయుచున్న పౌష్టికాహారమును సక్రమముగా పంపిణీ చేయవలెనని సూచించారు. అంగన్వాడీ స్థాయిలోనే బాలలకు విద్యాభ్యాసమునకు అవసరమైన ప్రాథమిక పరిజ్ఞానమును అందించి, నిర్ణీత వయస్సు పూర్తికాగానే ప్రాథమిక పాఠశాలలలో ప్రవేశింపజేయుటకు చర్యలు చేపట్టవలెనని ఆదేశించారు. ప్రభుత్వము సరఫరా చేయుచున్న బాలామృతం, పాలు, గుడ్లు, చిక్కీలు, నూనె తదితర పౌష్టికాహార పదార్థములను అర్హులైన లబ్ధిదారులకు సక్రమముగా అందజేసి,వారు వాటిని సముచిత ముగా వినియోగించుకొనునట్లు పర్యవేక్షించవలెనన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై ప్రజల ప్రత్యేక దృష్టి ఉన్నదని, అందుకు అనుగుణముగా కార్యకర్తలు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలెనని సూచించారు. ఎటువంటి అవకతవకలకు, అవినీతి అక్రమాలకు తావులేకుండా విధులు నిర్వహించవలెనని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన పక్షంలో సంబంధిత సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకొనుట తప్పదని సీడీపీవో మంగతాయారు హెచ్చరించారు.

# ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

విజయవాడ,ఆగస్టు26పల్లెవెలుగు



ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ విజయవాడ స్వీకారోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ప్రముఖ పారిశ్రామికవేత్తలు వినోద్ కోగంటి సత్యం రమేష్ చైర్మన్ అన్ని శివ నాగేశ్వరరావు వైస్ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ.. ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సుమారు లక్ష మంది కార్మికులు నివసించే ఆటోనగర్ ప్రాంతంలో ఐలా ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు. గత ఐలా కమిటీ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఐలా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నిరంతరం పోరాటం చేశామని చెప్పారు. ఐలా ఎన్నికలు నిర్వహించాలంటే కలెక్షన్లు 60 శాతానికి పైగా ఉండాలని అధికారులు సూచించడంతో, అందరూ సమష్టిగా కృషి చేసి 60 శాతానికి పైగా కలెక్షన్లు సాధించి ఎన్నికలు నిర్వహించుకున్నారని తెలిపారు. శాంతియుతంగా, ప్రశాంతంగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులందరికీ ఎంపీ చిన్ని అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా శివనాగేశ్వర రావు, వైస్ చైర్మన్‌గా దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీగా కలామ్ ఎన్నిక అయ్యారు నూతన కార్యవర్గం ఆటోనగర్ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలని ఆయన కోరారు.

## నూకాంబిక అమ్మవారి సేవలో మంత్రి

# కొండపల్లి శ్రీనివాస్ దంపతులు



- ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన కొండపల్లి శ్రీనివాస్
- పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు

అనకాపల్లి, ఆగస్ట్ 25పల్లెవెలుగు ఉత్త రాంధ్రుల ఇలవేల్పు, రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలోని ప్రసిద్ధ శ్రీ నూకాంబిక అమ్మవారిని రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి దంపతులకు దేవస్థాన అధికారులు, పాలకమండలి సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దంపతులు అమ్మవారి మూలవిరాట్‌ను దర్శించుకుని, ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు మంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ యాళ్ళ శ్రీధర్ కలిసి మంత్రి దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి శేషవస్త్రాలు, చిత్రపటం మరియు తీర్థ ప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారో గ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, పరిశ్రమల రంగం మరింత పురోగతి సాధించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు ఆలయ ధర్మకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పోలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరులు.

# కార్మికుల సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి

రాజమహేంద్రవరం, ఆగస్టు 26 పల్లెవెలుగు కార్మికుల సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేసి,




పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు లింగమలు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బొజ్జ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు వివాహం, ప్రసూతి, సహజ మరణం, అంత్యక్రియల సహాయ పథకాలు ఐదు నెలలుగా అమలు కావడం లేదని విమర్శించారు. ఏపీ పోర్టల్ రద్దు చేసి కార్మిక శాఖ కార్యాలయాల ద్వారాలే లేబర్ కార్డుల జారీ, రెన్యువల్స్ చేపట్టాలని కోరారు. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న 36 వేల క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందితే 10 లక్షల రూపాయిలు, సహజ మరణానికి 2 లక్షల పరిహారం చెల్లించాలని, రాజమహేంద్రవరంలో శ్రామిక భవన్ నిర్మాణం నిలుపుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ సహాయ కార్యదర్శి మంత్రిప్రగడ శ్రీనివాసరావు, హరీష్ కుమార్ మరియు వివిధ జిల్లాల నాయకులు, ఎలక్ట్రికల్ వర్కర్లు పాల్గొన్నారు

## ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ సభ్యులకు 15 లక్షల

# ప్రమాద బీమా పథకం ప్రారంభం

రాజమహేంద్రవరం, ఆగస్టు 26 (పల్లెవెలుగు ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం



15 లక్షల రూపాయిల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్రెస్ క్లబ్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఒక్కో సభ్యునికి అయ్యే ప్రీమియం మొత్తం 799 రూపాయిలను పూర్తిగా ప్రెస్ క్లబ్ ద్వారానే భరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ బీమా నమోదు ప్రక్రియ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుంది. సభ్యులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, పాన్ కార్డుతో పాటు నామినీ ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకువచ్చి నేరుగా బీమాను పొందవచ్చని సూచించారు. నమోదు సమయంలో సభ్యులు తమ ఫోన్ పే ద్వారా 799 రూపాయిలు చెల్లించాల్సి ఉంటుందని, అలా చెల్లించిన వెంటనే ప్రెస్ క్లబ్ ప్రతినిధి రమణ ఆ మొత్తాన్ని తిరిగి నగదు రూపంలో సభ్యులకు అందిస్తారని వివరించారు. దీనివల్ల సభ్యులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. గతంలో పోస్ట్ ఆఫీస్ లేదా ప్రెస్ క్లబ్ ద్వారా 10 లక్షల రూపాయిల ప్రమాద బీమా పాలసీ పొందిన వారు కూడా ఈ కొత్త 15 లక్షల రూపాయిల బీమాకు అర్హులని, దానివల్ల వారికి మొత్తం 25 లక్షల రూపాయిల బీమా రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రెస్ క్లబ్ సభ్యులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు

# యానాంలో శోభాయమానంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**ప్రవక్త ముహమ్మద్ (స) సందేశాలు సమాజానికి ఆదర్శం**





యానాం, ఆగస్టు 26 పల్లెవెలుగు జామియా మసీదు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు అత్యంత వైభవంగా మరియు ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు, మత పెద్దలు, యువత మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టణంలో శోభాయమానమైన ర్యాలీని చేపట్టారు. చేతిలో వర్ణరంజితమైన జెండాలు ధరించి పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీ వెంబడి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం మరియు ప్రేమ సందేశాలను ప్రజలకు చాటిచెప్పారు. జామియా మసీదు కమిటీ ప్రతినిధులు, స్థానిక మత పెద్దల సమక్షంలో మసీదు ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సర్వమానవ సౌభ్రాతృత్వం, లోక కల్యాణం మరియు సమాజంలో ప్రజలందరూ కులమతాలకు అతీతంగా శాంతి సామరస్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు (దూఆ) చేశారు. పోలీస్ యంత్రాంగం భద్రతా చర్యలు చేపట్టడంతో ర్యాలీ మరియు ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో పూర్తయ్యాయి. ఈ వేడుకను విజయవంతం చేసినందుకు మసీదు కమిటీ సభ్యులు ముస్లిం సోదరులకు, సహకరించిన పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు

# గల్లా లక్ష్మి కుటుంబానికి రూ.33 వేల సీఎం సహాయ నిధి

రావికమతం, ఆగస్టు26పల్లెవెలుగు మండలంలోని కన్నంపేట గ్రామానికి చెందిన జనసేన పార్టీ సానుభూతి పరురాలు గల్లా లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె కుటుంబాన్ని



ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంది. ఈ మేరకు మంజూరైన రూ.33 వేల విలువైన చెక్కును బుధవారం కొత్తకోట క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు, గల్లా లక్ష్మి కుమారుడు శ్రీనుకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, జనసేన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పీవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. జనసేన పార్టీ పేదల పక్షపాతిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజలు జనసేన పార్టీకి అండగా నిలవాలని ఆయన కోరారు.

# జెడ్. జోగంపేటలో గ్యాస్ సరఫరా

రావికమతం, ఆగస్టు26పల్లెవెలుగు జెడ్.జోగంపేటను కేంద్రంగా చేసుకుని గ్యాస్ సరఫరా చేయాలంటూ వచ్చిన వార్తకు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు స్పందించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి ఆదేశాల మేరకు రావికమతం పౌర సరఫరాల శాఖ డీటీ భాస్కరరావు



ఆధ్వర్యంలో బుధవారం జెడ్. జోగంపేటలో గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ.. జెడ్. జోగంపేటలో గ్యాస్ సరఫరా చేయాలని రావికమతం తహసీల్దార్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోయిందని తెలిపారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల ఆదేశాలతో గ్యాస్ సరఫరా ప్రారంభం కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంపై సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.గోవిందరావు తో పాటు ఆదివాసీ గిరిజనులు గలబరి రాజు, గోడ రాజేశ్వరి, బ్రిడ్జి జర్నీ తులసమ్మ, కే. భవాని తదితర గిరిజన మహిళలు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com